# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

బుధవారం 31 డిసెంబర్ 2025




## జమ్మికుంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడుగా సురేందర్ రావు

**ప్రజా సమస్యలతో పాటు సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**సర్పంచ్‌ల మండల ఫోరం అధ్యక్షుడు సురేందర్ రావు**

**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** జమ్మికుంట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా మండలంలోని శాయంపేట గ్రామ సర్పంచ్ మడికొండ సురేందర్ రావు ని ఎన్నుకోవడం జరిగినది. సురేందర్ రావుకు మద్దతుగా 13 మంది సర్పంచులు మద్దతు తెలిపారు. మద్దతు తెలిపిన వారిలో గంగ్రపల్లె సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ విలాసాగర్ సర్పంచ్ గరిగంటి శ్రీధర్ పాపయ్య పల్లె సర్పంచ్ ఏ నిర్మల .బిజిగిరి షరీఫ్ సర్పంచ్ రాచపల్లివనజ రాజయ్య .వెంకటేశ్వర్ల పల్లె సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు, శంభుని పల్లె సర్పంచ్ రాసపల్లి కోమల సదానందం, అంకుశ పురం సర్పంచ్ కావడి కుమారస్వామి, సైదాబాద్ సర్పంచ్ పుప్పాల రాజారాము,పెద్దంపల్లి సర్పంచ్ ఎగిత పద్మ కుమార్ ,జగ్గయ్య పల్లె సర్పంచ్ గట్టు హేమలత వీరన్న ,నాగంపేట సర్పంచ్ కప్పల పోచయ్య , పాపక్కపల్లె సర్పంచ్ గజనవేణి లక్ష్మి ఐలయ్య లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ, ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆయన కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, మనపై నమ్మకంతో ప్రజలు మనల్ని సర్పంచ్‌గా గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ సమస్యల పరిష్కారం దిశగా సుపరిపాలన అందించాలని కోరారు. గ్రామ సమస్యలతో పాటు సర్పంచుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నన్ను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సురేందర్ రావు పేర్కొన్నారు.

**సురేందర్ రావుకు ఘన సన్మానం..**

జమ్మికుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన గంగ్ర పల్లి సర్పంచ్ సురేందర్రావును జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావురావు సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్, మాదిరెడ్డి వెంకటరెడ్డి బల్మూరి సుబ్బారావు తోట లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ రాజయ్య పాలూరు నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



## ఇల్లందకుంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ధార సురేష్

**ప్రజల, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** ఇల్లందకుంట మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఇల్లందకుంట సర్పంచ్ ధార సురేష్ ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో 18 మంది సర్పంచ్ లు ఉండగా 10 మంది సర్పంచ్ లు ధార సురేష్ కి మద్దతు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా మర్రి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తోడేటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా బుస అశోక్, రేనుకుంట్ల శ్యామల, కోశాధికారిగా చింతం శ్రీలత, సభ్యులుగా రమణారెడ్డి, సంపత్, మాధవి, శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో మండలంలోని సర్పంచులు తనకు మద్దతు తెలిపి ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లందకుంట మండలంలోని సర్పంచుల సమస్యల పై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తానని, అందరికి అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని ఐకమత్యంతో 5సంవత్సరాల ప్రజా పరిపాలన చేయుటకు ముందుకు వెళ్తామని అన్నారు.



## సర్పంచ్ ఔదార్యం.. నాయి బ్రాహ్మణుడిచే పెద్దలకు క్షవరం

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం)** గ్రామంలో ఉన్న పెద్దలకు కటింగ్, సేవింగ్ చేయాలన్న ఆలోచన సర్పంచుకు వచ్చింది. చాలా దూరం నడవలేని, వయసు పైబడిన వారందరికీ ఫ్రీగా క్షవరం చేయించాలన్న ఆలోచన కలిగింది. వారికి అయ్యే ఖర్చును భరించేందుకు ముందుకు వచ్చారు. వివరాలలోకి వెళితే గోపాల్ పేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ సర్పంచ్ గురగాళ్ల బంగారయ్య మంగళవారం గ్రామంలో పెద్ద మనుషులందరిని గ్రామ నడి బొడ్డుకు పిలిపించుకున్నారు. కటింగ్, షేవింగ్ చేయించుకునేందుకు ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి లేని పెద్దలు, వృద్ధులు గ్రామంలోనే నాయి బ్రాహ్మణుడిచే క్షవరం చేయించుకోవాలని కోరాడు. ఒక రోజులో ఎంతమంది కటింగ్, సేవింగ్ చేయించుకున్న వారి ఖర్చును ఆయనే భరించి నాయి బ్రాహ్మణుడికి చెల్లించారు. గ్రామస్తులు కటింగ్, సేవింగ్ కు వెళ్లాలంటే తూడుకుర్తి, పోలికే పహాడ్, చాకల్ పల్లి, గోపాల్ పేట వెళ్లాల్సి ఉంటుంది. అయితే లక్ష్మీదేవి పల్లికి ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గురగాళ్ల బంగారయ్య సర్పంచ్ గా ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏదో ఒక మంచి పని చేయాలని ఆలోచన వచ్చి ఆయన నడవలేని పెద్దమనుషులందరికి క్షవరం చేయించేందుకు పూనుకున్నారు. గ్రామంలో నాయి బ్రాహ్మణుడు లేకపోవడంతో పోలికేపాడు గ్రామంలో పనిచేసే నాయి బ్రాహ్మణుడు ఈ గ్రామానికి వచ్చి ప్రజలకు కటింగ్, సేవింగ్ చేయాలని కోరారు. దీనివల్ల నాయి బ్రాహ్మణునికి జీవనోపాధితో పాటు గ్రామస్థులు క్షవరం చేసుకునేందుకు ఇతర గ్రామాలకు వెళ్లే సమస్య తొలగిపోనుంది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ గురగాళ్ల బంగారయ్యను గ్రామస్తులు అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**గోవింద నామస్మరణతో మారుమోగిన వెంకటాద్రి నగర్**





**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం లో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారు మ్రోగిపోయింది.ముక్కోటి ఏకాదశి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో ప్రతిష్టింపజేసిన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పూజారులు డింగరి హరికృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వారం వద్ద ఉన్న స్వామివారిని దర్శించుకుని మోక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు హరికృష్ణ ఆచార్యులు ముక్కోటి ఏకాదశి విశిష్టతను తెలియజేయడంతో పాటు పాటించవలసిన పద్ధతులను గురించి వివరించారు. ఆలయ అధ్యక్షులు ముక్కా జితేందర్ గుప్తా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

**అపర భద్రాద్రిలో...**

అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనమును ఆలయ వేద పండితులు వంశీధరాచార్యులు నవీన శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారం వద్ద ఆసీనులైన స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు తెల్లవారుజామునే అధిక సంఖ్యలో తల్లి రావడంతో ఆ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. గతంలో కంటే కూడా ఈ సంవత్సరం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వారం వద్ద ఉన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వైకుంఠ ద్వారం వద్ద స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ధనుర్మాస మాస ఉత్సవాలలో భాగంగా అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి తో పాటు కూడారై ఉత్సవం గోదారంగ నాయకుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ సహకారంతో గట్టిబంధ బస్సులు ఏర్పాటు చేసి క్యూలైన్లను ఏర్పాటు చేసి భక్తులకు దర్శనమిచ్చేలా సర్వం సిద్ధం చేసినట్లు వెల్లడించారు.



## సామాజిక న్యాయం ప్రజా కార్మిక సమస్యలపై పోరాటం

**కరీంనగర్, డిసెంబర్ 30(నినాదం):** రిపబ్లికన్ పార్టీ, రాష్ట్ర కార్యాలయంలో సామాజిక న్యాయం .ప్రజా కార్మిక సమస్యలపై సదస్సు నిర్వహించారు. అధ్యక్షుడు కాశిపాక అజయ్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పోరాటం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు రాజ్యాంగంలో ఉన్న హక్కులు కల్పించినప్పుడే సామాజిక న్యాయం వస్తుందని అది ఇప్పుడు సాధ్యం అవడం లేదని అన్నారు. రాష్ట్రంలో బిజెపి. టిఆర్ఎస్. కాంగ్రెస్ పార్టీలు వారి ఉనికి కోసమే రాజకీయం చేస్తున్నాయి కానీ ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని మండిపడ్డారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రజల కోసం పని చేస్తుందని. సామాజిక న్యాయం కోసం పని చేస్తుందని అన్నారు ప్రజలకు రాష్ట్రంలో. కేంద్రంలో ఎలాంటి సామాజిక భద్రత లేదని. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి ఇన్ని రోజుల అయినా కూడా నిరుపేదలకు ఎలాంటి సామాజిక న్యాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం కావాలంటే ఆర్ పి.ఐ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో మంచిరాల జిల్లా అధ్యక్షులు కారుకూరి శ్రీనివాస్,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాశిపాక అజయ్,మంచిర్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు జగదంబుల లలిత,తడిగొప్పుల వినోద్ కుమార్,సిహెచ్ లలిత, సట్ల రాజేశ్వరి, రేష్మి, సల్మాన్, సుల్తాన్ సైనధ్ తదితరులు పాల్గొన్నారు.




## కాకతీయ పాఠశాలలో విద్యార్థులకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్'

**మెరుగైన విద్యను అందించడమే కాకతీయ లక్ష్యం**

**విద్యాసంస్థల అధినేత అవిర్నేని సుధాకర్ రావు**

**జమ్మికుంట, డిసెంబర్ 30 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించేందుకు 'లెర్నర్స్ లెడ్ కాన్ఫరెన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే స్వయంగా తయారు చేసిన ప్రాజెక్టులు ఏర్పాటు చేసి విద్యార్థులు తమ అభిప్రాయాలు, ఆలోచనలు, నేర్చుకున్న విషయాలను స్వయంగా ప్రదర్శించే అవకాశం కల్పించారు. కాకతీయ విద్యాసంస్థల అధినేత చైర్మన్ కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అవిర్నేని సుధాకర్ రావు మాట్లాడుతూ... విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. నేటి విద్యా విధానంలో కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు కూడా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, లైబ్రరీ, క్రీడా సౌకర్యాలు వంటి వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను అలరించారు. విద్యార్థులు వివిధ అంశాలపై ప్రెజెంటేషన్లు, ప్రాజెక్టులు, సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించి తల్లిదండ్రులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు వివరించిన అంశాలపై తల్లిదండ్రులు సంతృప్తి చెంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రైవర్లూ మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే



**ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంగించినా కఠిన చర్యలు తప్పవు**

**హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ ఐ డి. శ్రీనివాస్**



**హుస్నాబాద్ డిసెంబర్ 30 నినాదం:** డ్రైవర్లూ మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే అని హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు, వ్యాన్లు, కార్లు, ఆటోలు నడిపే డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహణ దారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ని బందనలు ఉల్లంగించే వారు ఎంతటివారైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్లో ఇక నుండి 24 గంటలు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించనున్నారని, డ్రైవర్లు సైతం 24గంటలు రోడ్లపైనే ఉంటారు కాబట్టి అనుమానస్పద స్థితిలో ఎవరు కనబడినా వారి వాహణాలలో ప్రయాణం చేసినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే కాకుండా ప్రతీ డ్రైవర్ యూనిఫాం దరించాలని, రాంగ్ సైడ్ పార్కింగ్ చేయకూడదని, వాహణదారులు రాష్ డ్రైవింగ్ చేసినా, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఒక వేళ మైనర్లకు వాహణాలు ఇస్తే వాంచనీయ సంఘటన జరిగితే వాహణదారులతో పాటు వారి తల్లితండ్రులకు శిక్షపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది దూధ్యనాయక్, మొగిలినియక్, రాంప్రసాద్లో పాటు తదితరులు ఉన్నారు.

## దేవస్థానాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 30 (నినాదం):** రాష్ట్రంలో పురాతన దేవాలయాలతో పాటు పలు గిరిజన గ్రామ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు మంగళవారం బుగ్గారం మండలంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. స్థానికులు అత్యంత భక్తిశ్రద్ధలతో మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేవస్థానాల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహోత్సవం నిర్వహణలో దేవస్థాన కమిటీ, స్థానిక అధికారులు చేసిన ఏర్పాట్లు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏరుగట్ల మండల ఉపసర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఏర్పాటు

**ఆర్మూర్ ,డిసెంబర్ 30(నినాదం):** బాల్కొండ నియోజకవర్గం లో గల ఏరుగట్ల మండల ఉప సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గాన్ని మంగళవారం రోజున సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. ఏరుగట్ల మండల ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా ఆర్సి రెడ్డి హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా జె.డి. కిషోర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సున్నపు లక్ష్మి శ్రీనివాస్, కార్యదర్శిగా లోలపు రాజు, కోశాధికారిగా చాట్ల జనార్ధన్, ముఖ్య సలహాదారులుగా మూడ్ దయానంద్, సలహాదారులుగా సుమన్ గౌడ్, జాకిర్లను ఉపసర్పంచుల ఫోరం మండల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ఫోరం అధ్యక్షులు ఆసి రెడ్డి హనుమంత్ రెడ్డి తెలిపారు. ఏరుగట్ల మండల ఉప సర్పంచుల ఫోరం ఎయిర్ గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమాదేవారెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిర్ గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమాదేవారెడ్డి మండల ఉప సర్పంచ్ల ఫోరం కార్యవర్గ సభ్యులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించి, సత్కరించి అభినందనలు తెలియజేశారు. మండల ఉపసర్పంచ్ ల ఫోరం కార్యవర్గ సభ్యులు సమిష్టిగా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోమ దేవారెడ్డి కోరారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా భరత్ నియామకం



చింతపల్లి, డిసెంబర్ 30(నినాదం) మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆమనూరి భరత్ నల్లగొండ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ చైతన్య వేదిక ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె. హరినాథ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా సమాజంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న బీసీ ఎస్సీ ఎస్టీ. లకు చెందిన వారిని చైతన్యవంతులను చేయడానికి తన బాధ్యతగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డి. మాలతి, గ్రేటర్ మహిళ ప్రెసిడెంట్ వర్యవత్ పియాంక , రాజేంద్రనగర్ మండల్ ప్రెసిడెంట్ మాధవ్ , గ్రేటర్ వైస్ ప్రెసిడెంట్ రాధికృష్ణ , గ్రేటర్ జనరల్ సెక్యూరిటీ బిక్షపతి , వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

# రోగం కంటే మందులే మహా భయం

**మెడికల్ మాఫియాను కట్టుడిచేయాలి**

**ప్రజలను పీడిస్తున్న మెడికల్ షాపులు లైసెన్సులు రద్దు చేయాలి**

**మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి డిమాండ్**



**మణుగూరు డిసెంబర్ 30 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మెడికల్ మాఫియా ఆగడాలు రోజు రోజుకి స్తుతి మించిపోతున్నాయి. మనిషికి రోగం కంటే మందులు కొనాలంటేనే రోగులు బెంబేలెత్తిపోతున్నారు. రోగులను దోచుకునే మెడికల్ మాఫియాను కట్టడం చేస్తూ మెడికల్ షాప్ లైసెన్సులను రద్దు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ నాయకులు గురజాల గోపి డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరులో పార్టీ కార్యాలయంలో పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయనడిమాండ్ చేశారు. మణుగూరు మండలంలో ఉన్న మెడికల్ షాప్ లపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు చేపట్టి అక్రమాలకు పాల్పడే మెడికల్ షాప్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ రోగుల జేబులు ఖాళీ చేసే విధంగా మెడికల్ షాపులు ఇష్టారాజ్యంగా మందులు ధరలు వసూలు చేస్తున్న సంబంధిత అధికారు లు పట్టి పట్టినట్టు వివరిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల జాబితాను బహిరంగంగా ప్రదర్శించకుండా ఇష్టానుసారంగా మందులపై ధరలు వసూలు చేయడం, పేద ప్రజలపై జరుగుతున్న ఆర్థిక దాడిగా ఆయన అభివర్ణించారు. డాక్టర్ ఫీజు ?100 ఉన్న మందులు ధరలు వేల రూపాయలకు చేరుకోవడం అన్యాయమని ఈసందర్భంగా ఆరోపించారు. అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లే సామాన్య ప్రజలు చికిత్స కంటే మందుల ఖర్చుతోనే కుంగిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. మెడికల్ ధరల నియంత్రణ సంబంధించిన నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమై అవి ఎంత మాత్రం రోగులకు ఉపయోగపడటం లేదని ఆరోపించారు. మణుగూరు పట్టణంలో మెడికల్ మాఫియా ఇంత దారుణంగా ఉన్న డ్రగ్ ఇన్స్పెక్టర్లు తనిఖీ చెయ్యకపోవడం పలు అనుమానాల కుతావిస్తుందని అని ఆరోపించారు. మణుగూరు మండలంలో మెడికల్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే అనేక షాపులపై కేసులు నమోదు చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. మెడికల్ మాఫియా దోసుకున్న సొమ్మును రోగులకు తిరిగి పంపిణీ చేయాలని ఇదే నిజమైన ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛని అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేసి అధికారుల పనితీరుపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే మెడికల్ ధరలపై ఫిర్యాదులు స్వీకరించే ప్రత్యేక హెల్ప్లైన్ కూడా ఏర్పాటు చేయాలని అది ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంచాలని ఆ డిమాండ్ చేశారు. సమాజంలో రాజకీయాలు వేరు పేదల ఆరోగ్యం వేరు అది వ్యాపారం కాదని ఇకనుంచి దోపిడీని సహించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు మెడికల్ మాఫియాపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని గురిజాల గోపి డిమాండ్ చేశారు.

# రైతులు ఆందోళన చెందనవసరం లేదు



**పాలేరు డిసెంబర్ 30 ( నినాదం) :** యూరియా కోసం రైతులు ఆందోళన చెందనవసరం లేదని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ అన్నారు. మండలం లోని వివిధ సోసైటీలలో మంగళవారం పంపిణీ చేసిన యూరియా ను పరిశీలించారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో గ్రోమోర్ వద్ద రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉన్న వారికి పంపిణీ చేయాలని నిర్వహాకులను ఆదేశించారు.ఆమె స్వయంగా రైతుల వద్ద నుంచి జీరాక్స్ ల సేకరించి వీరందరికి యూరియా ఇవ్వాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేలకొండపల్లి మండలంలో మంగళవారం 9, కేంద్రాలలో 2,600 యూరియా కట్టలను పంపిణీ చేసినట్లు తెలిపారు.మండలం లోని రైతాంగం కు యూరియా కోరత లేకుండా ఉండేందుకు మరో 250 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఇండెంట్ పెట్టినట్లు తెలిపారు.రైతులు ఆందోళన చెందకుండ వరస క్రమంలో తీసుకోవాలని సూచించారు.యాఫ్ సాంకేతిక వలన నిలిచిపోవటంతో రైతులకు ఇబ్బందులు లేకుండా పాత పద్దతి లో పంపిణీ చేసే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.బుధవారం నేలకొండపల్లి సోసైటీలో 400 యూరియా బస్తాలు రైతులకు అందించనున్నట్లు తెలిపారు.పంపిణీ వలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో,వ్యవసాయ, విస్తీరణాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల కోసం శిక్షణ శిబిరం

**ముఖ్యఅతిథిగా హాజరైనా మహమ్మద్ అలీ షబ్బీర్**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** నిజామాబాద్ జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో బోధన్ రోడ్‌లోని నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉద యం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా, జిల్లాకు చెందిన హజ్ యాత్రికులం దరూ పెద్ద సంఖ్య లో హాజరై శిక్షణ పొందారు. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభిం చారు. కార్యక్ర మంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖుస్రో పాషా కూడా పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత పండితులు



హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు, విధి విధా నాలు, హజ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయాణ ఏర్పా ట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు. హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు. మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక కూర్చోవడం, మార్గనిర్దేశం ఏర్పాటు చేయడం విశేషం. శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు, నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షి తంగా నిర్వహించుకు నేందుకు ఎంతో ఉపయోగ పడుతుందని యాత్రి కులు తెలిపారు. ఈ సంద ర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ల ప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సహాయ సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

**నూతన సంవత్సర వేడుకలో అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు**

**సీఐ రాజ్ కుమార్ గౌడ్**



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 30(నినాదం) :** నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన,మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని,అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవు.సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ మరియు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమిగూడటం నిషేధం అన్నారు..ఆరుబయట ప్రదేశాలలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదన్నారు.గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు చేయరాదు.డిసెంబర్ 31వ తేదీన మరియు జనవరి 1 రోజున మరిపెడ మండల ప్రాంతం అంతట డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ పోలీస్ వారు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున మద్యం సేవించి వాహనాలపై తిరగ రాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం,బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి వృద్ధులకు, చిన్న పిల్లలకు, రోగులకు,ఇబ్బంది కలుగుతుంది.కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.అధిక మత్తు వల్ల విచక్షణ కోల్పోయి దుర్మార్గపు పనులు చేసే అవకాశం ఉంది. అలాగే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి.మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా.ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా కోరారు.అదేవిధంగా చైనా మాంజా ఉపయోగించడం వల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాటిని నిషేధించడం జరిగింది.కావున చైనా మాంజా వినియోగించకూడదు అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్టరిత్వం కఠిన చర్యలు తీసుకోబడతాయి.

# ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుపై తగ్గిన యాజమాన్యం

**వికారాబాద్, డిసెంబర్ 30( నినాదం):** జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండలం పరిధిలో ఏర్పాటు చేయాలనుకున్న ఇథ నాల్ ప్లాంట్ ఏర్పాటు పై సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఏర్పాటును ప్రజలు సమిష్టిగా వ్యతిరేకించారు. దీంతో ప్లాంట్ ఏర్పాటు పై ప్రజాభిప్రాయాన్ని గౌరవించి విరమించు కుంటున్నట్లు యాజమాన్యం ప్రకటించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్లాంట్ ఏర్పాటుతో ఏలాంటి ముప్పు లేదని యాజమాన్యం వాధించినప్పటికి మెజారిటీ ప్రజలు అంగీకరించ పోవడంతో యాజమాన్యం వెనకకు తగ్గింది. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ సుదీర్ బాబు, కన్నెగంటి రవి, కిరణ్, గీతామహేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## యూకె హౌస్ ఆఫ్ లార్డ్స్‌గా ఎంపికైన తెలంగాణ బిడ్డ ఉదయ్ నాగరాజుకు ఘన సత్కారం



**వరంగల్ డిసెంబర్ 30 (నినాదం) :** యూకే పార్లమెంటు హౌజ్ ఆఫ్ లార్డ్స్ (రాజ్యసభ సభ్యులు)గా ఎంపికైన ఉదయ్ నాగరాజున హన్మకొండ నగరానికి చెందిన అనేకమంది ప్రముఖులు ఘనంగా సత్కరించారు. హన్మకొండ సుబేదారి ఆఫీసర్ క్లబ్ వేడుకల మందిరంలో సోమవారం ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వరరావు,గణేశ్ సారధ్యంలో కన్నుల పండుగగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ చాహట్ బాజ్ పేయ్ మాట్లాడుతూ భారత సంతతికి చెందిన తెలంగాణ వాసుడై ఉదయ్ నాగరాజు యూకె చట్ట సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ గా శాశ్వత సభ్యునిగా ఎంపిక కావడం మన దేశానికి గౌరవం, మన సంతతి వారు విదేశీ చట్ట సభల్లో ప్రాతినిధ్యం పొందడం వల్ల అంతర్జాతీయసంబంధాల మెరుగుపర్చడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు . కఠోరమైన దీక్షతో పనిచేస్తే మాత్రమే అవకాశం ఏర్పడుతుందని ఆమె చెప్పారు. హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ హౌజ్ ఆఫ్ లార్డ్స్ గా ఎంపికైన ఉదయ్ నాగరాజు జీవిత సభ్యునిగా నిర్వహించే విధులపై వివరించారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థిగా చిన్నతనం నుండే విద్యతో పాటు రాజకీలపై మంచి ఆసక్తి ప్రదర్శించేవారని తెలిపారు. సభలో ప్రసంగించిన అనేకమంది వక్తలు ఉదయ్ యూకెలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అభిలాషించారు. అనంతరం ఉదయ్ నాగరాజుతో పాటు సతీమణి గౌరిని ఘనంగా సత్కరించారు. ఉదయ్ నాగరాజు మాట్లాడుతూ తాను నక్కల గుట్ట ప్రాంతంలో వుంటు వరంగల్ పబ్లిక్ స్కూలు, సెయింట్ పీటర్స్,పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన విషయం గుర్తు చేశారు.నాడు పాఠశాల టీచర్లు బోధించిన పలు అంశాలు విద్యాపరంగా మంచి విద్యార్థిగా అవకాశం ఇవ్వగ పి.వి.నరసింహారావు, సింగాపురం రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యుల నేపథ్యం రాజకీయాలు కావడం తమ కుటుంబంతో బంధుత్వం తమ తండ్రి స్వర్గీయ హనుమంతరావు,పెద్ద నాన్న స్వర్గీయ రఘురామారావు ఎన్నికల సమయంలో ఆ కుటుంబాలకు ముఖ్య విషయాలలో సేవలు అందించడ వల్ల చిన్ననాడే రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగిందని తెలిపారు. రాంటెక్ లో యింజనీరింగ్ పూర్తి చేసిన తాను యూకెలో డబుల్ డిగ్రీ పొందిన తాను ఉద్యోగం చేస్తూ అక్కడి ప్రధాన రాజకీయ పార్టీల పనితీరును తెలుసుకొని లేబర్ పార్టీలో భాగస్వామ్యం కావడం, గత పదేళ్లకు పై పార్టీ నిర్మాణం కొరకు క్రుషి తనకు పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేందుకు అవకాశం వచ్చిందన్నారు. కాని స్వల్ప ఓట్ల ఆధిక్యతతో ఎన్నికల్లో ఓడినా నా సేవలు గుర్తించి అత్యున్నత పదవికి ఎంపిక చేసారని వివరించారు. ప్రతీ అంశంలో సతీమణి గౌరి ప్రోత్సాహం బంధుమిత్రుల సూచనలు సహకారాలు మరువ లేనివని తెలిపారు. రాజరిక పాలన వున్న అక్కడి వ్యవస్ ప్రభువులకు ప్రభుత్వానికి మధ్య ముఖ్య విషయాలలో ప్రభుత్వం తరుపున హౌజ్ ఆఫ్ లార్డ్స్ సభ్యుల పాత్ర వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్ పి.వి. శివకుమార్ పిన్న,ఎప్ ఎల్ డిఐ జాతీయ అధ్యక్షుడు పి.వి.రావు, బిజెపి నేత రావు పద్మ అమరేందర్,ఐటిడిఏ మజీ పివో చక్రధర్ రావు,రిటైర్డ్ జడ్జి కల్వల దేవి ప్రసాద్,కుడా మాజీ చేర్మన్ సుందర్ రాజ్, ఏఓయూ మాజీ ఉపకులపతి సీతారామారావు. లయన్ వెంకటరెడ్డి,మనోహర్ రావు,డా.శ్రీకాంత్, పింగిళి శరత్,డా.శిరీష్ఇటుకాల మున్నా,బిల్డర్లు ప్రేమ్ సాగర్,రాజ్ కుమార్,చరణ్ ,విక్రమ్, కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ హెచ్ ఏ ఎల్ కాలనీ లోని శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ కమిటీ సభ్యులతో కలిసి పనులు ప్రారంభించారు. అందులో భాగంగా శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామిని ప్రత్యేకంగా దర్శించుకొనుటకు భక్తులకు అనుకూలంగా ఉండే విధంగా గిరి ప్రదక్షిణ కు దారి, దేవాలయ గుట్ట మీదకి మెట్ల దారి, కళ్యాణ మండపానికి ఛానల్ గేట్లను ప్రారంభించారు.అనంతరం ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, లక్ష్మీ నరసింహ స్వామి కృప ఎల్లప్పుడూ ప్రజలందరి



పైన ఉండాలని, లక్ష్మీ నరసింహ స్వామి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకేఎమ్ ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేన గుప్త, ఉపాధ్యక్షులు ఎన్ శ్రీరాములు, ఆర్ యాదగిరి ప్రధాన కార్యదర్శి, ఈ సురేష్ కోశాధికారి, నరసింహారెడ్డి కార్యదర్శి, శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రవీందర్ గౌడ్, టీవీ శ్రీను, భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సిహెచ్ బుచ్చి రెడ్డి, అంజి యాదవ్, గోవర్ధన్ రెడ్డి, ఐ యాం సాగర్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, కూన రాఘవేంద్ర గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, గౌడ్ శెట్టి శివ ఈశ్వరరావు, షాకీర్, వెంకట్, నర్సింగరావు, మురళి, ప్రభాకర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో నేరాల నియంత్రణ

**డ్రంకన్ డ్రైవ్ తనిఖీలతో సత్ఫలితాలు**

**వార్షిక నివేదికలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** పోలీస్ సిబ్బంది అంకితభావం, ప్రభుత్వ విభాగాల సమన్వయం, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తున్నట్టునిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, తెలిపారు. పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో 2025 వార్షిక క్రైమ్ రిపోర్ట్ ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గతేడాదితో పోలిస్తే ఓవరాల్ గా క్రైమ్ రేటు తగ్గినట్టు తెలిపారు. గతేడాది మొత్తం 8983 వివిధ నేరాలు నమోదు కాగా, 2025లో 8624 కేసులకు తగ్గినట్టు తెలిపారు. పిల్లలపై జరిగే నేరాల సంఖ్య 120 నుంచి 168కి పెరిగినట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చినట్టు సీపీ తెలిపారు. బ్లాక్ స్పోర్ట్స్ గుర్తించి ఆయా చోట్ల రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గినట్టు తెలిపారు. గతేడాది మొత్తం 857 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 353 మంది మృతిచెందగా, 782 మంది గాయపడ్డారని, 2025వ సంవత్సరంలో 780 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా 276 మంది మృతిచెందినట్టు తెలిపారు. ప్రమాదాలను తగ్గించడంతో పాటు మృతుల సంఖ్యను తగ్గించగలిగినట్టు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ పై ఉక్కుపాదం డ్రంకెన్ డ్రైవ్ నిరంతరం చేపట్టిన తనిఖీలతో మంచి ఫలితాలు వస్తున్నట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో సైతం ఈతనిఖీలు దోహదం చేస్తున్నట్టు తెలిపారు. గతేడాది మొత్తం 8410 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు కాగా.. ఈసారి విస్తృత తనిఖీలతో ఆ సంఖ్య 17,627 కు చేరిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో వారితో పాటు ఎదుటి వారికి కూడా ప్రమాదకరమని



కావున ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.డ్రగ్స్ పై యుద్ధం రానున్న సంవత్సరంలో కొన్ని లక్ష్యాలతో ముందుకు వెళున్నట్టు సీపీ తెలిపారు. ప్రధానంగా డ్రగ్స్పై యుద్ధం చేయనున్నామని తెలిపారు. ఇది వరకే కళాశాలల్లో, గ్రామాల్లో పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇది మరింత విస్తరించనున్నట్టు తెలిపారు. నిజామాబాద్ జిల్లాకు ప్రధానంగా జాతీయ రహదారులను ఆనుకొని ఉండటంతో అంతరరాష్ట్ర దొంగలు దోపిడీలకు పాల్పడుతున్నారని, వీటిని నివారించడ కోసం డైనమిక్గా పెట్రోలింగ్ చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించినట్టు తెలిపారు. వరదలతో వెంటనే సాయం చేసేందుకు వీలుగా డీడీఆర్ఎఫ్ ఫోర్సు పోలీస్ శాఖ నుంచే సిద్ధం చేస్తున్నామని తక్షణం రెస్పాండ్ అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాలపై మరింత అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. అడ్డంకి కాము.. కానీ హద్దు మీరొద్దు కాగా న్యూయర్ వేడుకలపై సీపీ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సంబరాలు నిర్వహించేందుకు పోలీస్ శాఖ అడ్డంకి కాదని, కానీ హద్దులు మీరొద్దని సూచించారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా మరింత విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. మద్యం తాగి రోడ్లమీద వాహనాలు నడిపిస్తే రూ.10 వేలకు మించిన ఫైన్తో పాటు జైలు శిక్ష సైతం పడనున్నట్టు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అదనపు డి.సి.పి (అడ్మిన్ ) జి. బస్వా రెడ్డి , నిజామాబాదు ఏసిపి రాజా వెంకటరెడ్డి ,బోధన్ ఎసిపి శ్రీనివాస్ , ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర్ రెడ్డి , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ , సైబర్ క్రైమ్ ఏసిపి వై. వెంకటేశ్వర్ రావ్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీశైలం,సిఐలు ఎస్సైలు, సిసిఆర్బి సీఐ వీరయ్య , ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 3- డిసెంబర్ 2025


## అర్చకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర అర్చక ఉద్యోగులు సంఘం జేఏసీ చైర్మన్: గంగు ఉపేంద్ర శర్మ**



**భీమదేవరపల్లి 30 డిసెంబర్ 30 (నినాదం):**
మంగళ వారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి వారి దేవాలయ ప్రాంగణం లో అర్చక ఉద్యోగుల సమావేశం దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు కంచనపల్లి రాజయ్య శర్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ దూప దీప నైవేద్య అర్చకుల కోసం చట్ట సవరణ చేసి దూప దీప నైవేద్య అర్చకులను దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావాలి. దేవాదాయ శాఖకు రక్షణ కవచంగా మారిన 30/87 ,2007 చట్టాన్ని మరియు 888 జీ ఓ ను సవరించాలి. 6ఎ 6బి 6సి కెటగిరి దేవాలయాలలో పని చేస్తున్న అర్చక ఉద్యోగులను ఔట్ సోర్స్ మరియు 4 వతరగతి ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. ఈ 3 కాటగిరి దేవాలయాలలో పని చేస్తూ రెగ్యులర్ గాని అర్చక సిబ్బంది ఉద్యోగ సోదరులు సుమారు 8 వేల మంది ఉన్నారని వారికోసం ఈ పోరాటం అని ఆర్భాటాలు లేకుండా సంఖ్య బలానికి అనుగుణంగా ప్రణాళిక బద్దంగా ముందుకు సాగడానికి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలని 121 జీ ఓ రద్దు పరచడం వలన దేవాలయాలలో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న తాత్కాలిక అర్చక ఉద్యోగ సోదరులు అందరినీ కూడా రెగ్యులర్ చెయ్యాలని కోరారు. ఈ చట్ట సవరణ కొరకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండ సురేఖ మరియు బీ సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి కాలయాపన చెయ్యకుండా దేవాదాయ శాఖ పదవి విరమణ పొందిన ఉద్యోగుల తో బహుముఖ ప్రజ్ఞా శాలులతో కమిటీ నియమించాలని దీని వలన రాష్ట్రం లో ఉన్న 16 వేల దేవాలయాల లో పని చేస్తున్న అర్చక ఉద్యోగుల కు దూప దీప నైవేద్య అర్చకులకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ నెల 2వ తేదీన మడికొండ లో నిర్వహిస్తున్న వరంగల్ ఉమ్మడి జిల్లా అర్చక ఉద్యోగ సదస్సు ను విజయ వంతం చెయ్యాలని కోరారు. అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి వి ఆర్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ దేవాదాయ శాఖ నూతన చట్ట సవరణ చేసి అధికారులకు ఒక విధంగా అర్చక ఉద్యోగులకు ఒక విధంగా వేతన విధానాలు ఉన్నాయని ఈ అసమానతలు తొలగించి తెలంగాణ దేవాదాయ శాఖలో ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ముఖ్యర్చకులు మొగిలిపాలెం రాంబాబు,గుడ్ల శ్రీకాంత శర్మ అర్చకులు తాటికొండ వినయ్ శర్మ,నందనం సందీప్ శర్మ,తాటికొండ రమేష్ శర్మ,జానకీపురం రవి శర్మ, శరత్ చంద్ర, శివకుమార్,శ్రావణ్ కుమార్ సిబ్బంది రవి శ్రీధర్ బిక్షపతి రాజేందర్ రాజు కల్యాణి చాంద్ బీ కవిత తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్30( నినాదం ):** రబీ సీజన్ కి సంబంధించి యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటుచేసిన హాలో యూరియా యాప్ శిక్షణ కార్యక్రమం సమావేశానికి హాజరయ్యారు. జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. యూరియా కోసంరైతులు గతంలో లాగా క్యూ లైన్ లలో నిలబడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తీసుకువచ్చిన "ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ " రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని తెలిపారు. ఈ యాప్ ద్వారా కూర్చున్న చోటు నుండే ఏ షాపులో ఎంత యూరియా అందుబాటులో ఉందో తెలుసుకోవచ్చని, అంతేకాక ఏ డీలర్ వద్ద ఎంత స్టాక్ ఉందో వెంటనే తెలిసిపోతుందని అన్నారు .ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ వల్ల యూరియా క్రమబద్ధీకరణ సైతం చేసుకోవచ్చని ,అలాగే ఏ పంటకు ఎంత యూరియా వేయాలో కూడా యాప్ లో అందుబాటులో ఉందని, నల్గొండ జిల్లాలో ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ విజయవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ ఈ యాప్ పై ఇంకా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు.రైతులు అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియా వాడితే భూమి సారవంతం కోల్పోయి దిగుబడి తగ్గే అవకాశాలు ఉన్నాయని, ఈ విషయం రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో యూరియా పంపిణీని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ఫర్టిలైజర్ అమ్మకం కేంద్రాల వద్ద అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, షామియానా, తాగునీరు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రం లో కనీసం మూడు కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం 6 గంటల నుండే యూరియా అమ్మకాలు ప్రారంభించాలని, యూరియా సరఫరా సక్రమంగా నిర్వహించేందుకు మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.డీలర్ రైతులు యాప్ ద్వారా బుక్ చేసుకొన్న ఐడి నెంబర్ ఆధారంగా యూరియాను పంపిణీ చేయాలని, ఒకవేళ ఎవరైనా రైతు యాప్లో బుక్ చేసుకోకుండా నేరుగా ఫర్టిలైజర్ కేంద్రానికి వచ్చినట్లయితే రైతులకు సహకరించి యాప్ లో బుక్ చేసుకునే విధంగా చూడాలన్నారు. యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయవద్దని, అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని, ఇతర వినియోగాలకు యూరియా వాడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, యూరియా కోసం రైతులు క్యూ లైన్లలో ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ ధాన్యం సేకరణ పై సమీక్షించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా సహకార అధికారి పత్యానాయక్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, మార్క్ఫెడ్ డి ఎం జ్యోతి, వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవోలు, తహసిల్దార్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మంథని టౌన్ డిసెంబర్ 30 (నినాదం):**తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ సెట్)- 2026 ద్వారా 2026-2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లుగా పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి వుటూరి శ్రీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 21 వరకు దరఖాస్తులు తీసుకుంటామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష ద్వారా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం తప్పక ఉండాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం) జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం తప్పక ఉండాలని, లేని పాఠశాలల్లో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో శౌచాలయాలు, అంగన్వాడీల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం అంశాలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మరుగుదొడ్ల సౌకర్యం లేని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన నివేదికను విద్యాశాఖ అధికారుల ద్వారా తెప్పించుకుని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మరుగుదొడ్ల సౌకర్యం లేని పాఠశాలల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద టాయిలెట్స్ మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు త్వరిత చేపట్టాలని, మార్చ్ 31లోపు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని 35 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ డబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో తాగునీటి వసతి కోసం చేపట్టిన పనులపై పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు కేవలం 9 అంగన్వాడీల్లో మాత్రమే తాగు నీటి వసతికి పనులు పూర్తి చేసినట్లు, ఇంకా 26 అంగన్వాడీల్లో పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పగా ఆయా పనులని జనవరి మొదటి వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అంగన్వాడీల్లో టాయిలెట్లు నిర్మాణం కోసం మంజూరైన పనులను కూడా జనవరి మొదటి వారంలోపు పూర్తి చేయాలని ఈడబ్ల్యుఐడీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా ప్రభుత్వానికి చెందిన పలు శాఖల పరిధిలో గత పదిహేళ్లుగా క్లైమ్ చేయని బ్యాంకు అకౌంట్లు ఉంటే వాటి సమాచారం తెలుసుకొని వెంటనే వాటిని ఆక్టివేట్ చేసుకోవాలని సూచించారు. తద్వారా ఆయా క్లైమ్ చేయని అకౌంట్లో ఉన్న నగదును ప్రజాప్రయోజనార్థం పనులకు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో కలెక్టర్ నిధుల నుంచి గ్యాస్ కనెక్షన్లు ఇప్పించడం జరిగిందని, ఇప్పుడు ఆయా పాఠశాలల్లో గ్యాస్ కనెక్షన్ వినియోగిస్తున్నారా ఇంకా కట్టెల పొయ్యి మాత్రమే వాడుతున్నారా? అన్ని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆరా తీశారు. తప్పనిసరిగా అన్ని పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారా మాత్రమే వంట చేయాలని కట్టేల పోయి వినియోగించడం జరగవద్దని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని ఉమాదేవి, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
జిల్లావ్యాప్తంగా 31 డిసెంబర్ రాత్రి, నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలకు సూచించారు. ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా వేడుకలు నిర్వహించాలని ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శాంతి–భద్రతలకు భంగం కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా, భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, స్పీడ్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు చట్టవిరుద్ధమని, వీటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే, వారిపై మాత్రమే కాకుండా వారి తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. పోలీస్ అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు, సమావేశాలు, ఈవెంట్లు, బహిరంగ కార్యక్రమాలు నిర్వహించరాదని, జిల్లావ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని గుర్తు చేశారు. ప్రైవేట్ ఈవెంట్లు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా పోలీస్ మరియు ఎక్సైజ్ శాఖల అనుమతులు పొందాలని సూచించారు. రోడ్లపై కేక్ కటింగ్‌లు చేయడం, టపాకాయలు వెలిగించడం, బైక్ రేసింగ్‌లు నిర్వహించడం చట్టప్రకారం నేరమని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇళ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాల్లో స్పీకర్లు, సౌండ్ బాక్సులు, మైక్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయాలంటే పోలీస్ అనుమతులు తప్పనిసరి అని స్పష్టం చేశారు. జిల్లా లోని ప్రతి మండల పరిధిలో ఒకే నిబంధనలు అమల్లో ఉంటాయని తెలిపారు. యువత నిబంధనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకుని, పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు.

# మాతాశిశు కేంద్రం పై వివక్ష ఎందుకు?

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



ధర్మపురి ప్రతినిధి డిసెంబర్ 30 ( నినాదం):
పేద బీద ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావాలని కోట్ల రూపాయలతో ప్రారంభించిన మాతా శిశు ఆసుపత్రి పై ఎందుకు వివక్ష చూపుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధర్మపురి పట్టణ కేంద్రంలో 7 కోట్లతో నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆసుపత్రి పై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతోందని డాక్టర్లను సిబ్బందిని నియమించక అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు అందుబాటులోకి తేకపోవడంతో మంగళవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ నాయకులతో ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉండవలసిన మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని టెంపుల్ సిటి అని ధర్మపురి మరియు చుట్టు పక్కల ప్రాంతాల మహిళలు, పిల్లలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా ప్రత్యేక చొరవతో నిర్మించామని తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం తో మాతా శిశు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం, ఈ మాతా శిశు కేంద్రాలు వచ్చిన తర్వాత ప్రసవాలు జరగడమే కాకుండా ఆర్థికంగా సహకారం అందించడం కూడా జరిగిందన్నారు. ఈ మాతాశిశు కేంద్రాల ద్వారా శస్త్ర చికిత్స తగ్గి, సహజ ప్రసవాలు పెరిగాయని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితమే ఈ మాతాశిశు కేంద్రాన్ని కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభం జరిగినా నేటికి ప్రజలకు ఎలాంటి సేవలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లు, మౌళిక సదుపాయాలు కల్పిస్తే, ఈ ధర్మపురి ప్రజలకు ప్రసూతి సేవలు అందుతాయని ఆ దిశగా స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కృషి చేయాలన్నారు. నాడు విప్ గా నేడు మంత్రిగా, అధికారం చేతిలో ఉన్నా కూడాఎందుకు ఈ ఆసుపత్రిని ప్రజల అందుబాటులోకి తీసుకురావడం లేదని ప్రశ్నించారు. గెలిచిన నాడే ఈ ఆసుపత్రికి తెరుస్తే, ఈ రెండు సంవత్సరాల్లో వేల మంది ప్రజలకు మేలు జరిగి ఉండేదని అన్నారు. విపక్షాలు చెప్పక ముందే ఆసుపత్రి తెరచి ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించాలన్న ఆలోచన లేదని విమర్శించారు. ఆసుపత్రి చుట్టూ పిచ్చి మొక్కలు మొలిచాయని మంత్రిగా ఒక్క సారి వచ్చి చూసిన దాఖలు లేవని అంత సమయం లేకుండా ఉన్నారా అని ఎద్దేవా చేశారు. తక్షణమే మాతాశిశు ఆసుపత్రిని ప్రజల కు అందుబాటులోకి తీసుకువచ్చి సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ అయ్యోరి రాజేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తా



**మిర్యాలగూడ డిసెంబర్ 30(నినాదం):** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎలక్షన్ అభ్యరిగా పోటీ చేస్తున్న హై కోర్టు న్యాయవాది, కౌన్సిల్ అభ్యర్థి ఎంఏకే ముఖిద్ బార్ కౌన్సిల్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ లో అధ్యక్షులు నేతి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశంలో ముఖిద్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బార్ కౌన్సిల్ అభ్యర్థిగా గెలిపించినట్లయితే న్యాయవాదుల సమస్యలపై పోరాడి వాటిని సాధిస్తాననీ న్యాయవాదులకు భరోసాను ఇచ్చారు, మొదటినుంచి అందరికీ అప్తుడుగా, స్థానికుడిగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి సత్యనారాయణ,జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, ఉపాధ్యక్షులు సుండి శ్రీనివాస్, గుర్రం రామకృష్ణారెడ్డి, సకినాల వేలాద్రి, గొడ్డటి సాయికుమార్ యాదవ్, ఏచూరి శ్రీనివాస్, సుదర్శనం రాంబాబు, పవన్ కుమార్, పద్మయ్య, రాయారపు భాస్కర్, కొంక వెంకన్న, డి.శ్రీనివాస్ చారి, కందిబండ శ్రీనివాస్, ఎస్ ఆర్కె.ప్రభాకర్, ఎండి ఇబ్రహీం, ఇక్బాల్, నుస్రత్, ఆంజద, తాజుద్దీన్, చంద్రశేఖర్ రెడ్డి, మాతంగి సైదులు, మహంకాళి రాజేష్, వెంగళరావు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి క్రీడల్లో ప్రతిభ కనబరచాలి



వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం) ప్రతి విద్యార్థి క్రీడలతో పాటుచదువులో తమ ప్రతిభను కనపర్చాలని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్‌ఖాన్ కోరారు. అమరచింత పట్టణంలోని దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితిఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించారు. అమరచింతజడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన క్రీడలకు అమరచింతమున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల విద్యాధికారి, స్కూల్‌ప్రధానోపా ధ్యాయురాలు కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి అయూబ్ ఖాన్, ఆత్మకూర్ మార్కెట్ మాజీ చైర్మన్ ఎస్ ఏ.రాజు లుహాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్ ఎగరవేసి క్రీడాకారుల పరిచయంతో క్రీడలనుప్రారంభించారు. దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో గత 15సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలు నిర్వహిస్తున్నందుకు సేవాసమితి వారికి అభినందనలు తెలిపారు. అనంతరం అమరచింత మండల విద్యాధికారిగాబాధ్యతలు చేపట్టిన స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణిని ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితిఅధ్యక్షులు సయ్యద్ కలాం పాషా, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి విష్ణు,వెంకటేశ్వర్ రెడ్డి, రాకేష్ గౌడ్, ఉపాధ్యాయులు రవి, సిఆర్పి స్వామి,అర్జున్ కుమార్ తో పాటు ఉపాధ్యాయ బృందం, మున్సిపల్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఆపరేషన్ స్మైల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ డా. శబరీష్.



మహబూబాబాద్ డిసెంబర్ 30(నినాదం): జిల్లాలో బాలల భవిష్యత్తును కాపాడే దిశగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమ పోస్టర్ ను జిల్లా ఎస్పీ అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం, పిల్లల రక్షణ, పునరావాసం మరియు వారి హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు ఎస్పీ తెలిపారు. జనవరి 1 నుండి 31, 2026 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖ, చైల్డ్ లైన్ (1098), జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ( ఏ ఎచ్ టి యూ), షీ టీమ్స్, భరోసా కేంద్రం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీ డబ్ల్యూ సీ) తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయనున్నాయి. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రతి బాలుడు గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉన్నాడు. బాలల చిరునవ్వును కాపాడటమే ఆపరేషన్ స్మైల్ యొక్క ప్రధాన లక్ష్యం. బాల కార్మిక వ్యవస్థపై రాజీ పడేది లేదు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమ లక్ష్యాలు బాల కార్మికులను గుర్తించి రక్షించడం,బాధిత పిల్లలకు పునరావాసం కల్పించి విద్యలో చేర్చడం,బాలలపై జరిగే అక్రమ రవాణా, దోపిడీ, దౌర్జన్యాలను అరికట్టడం,ప్రజల్లో అవగాహన పెంపొందించడం.ప్రజలు ఎవరైనా బాల కార్మికులు లేదా పిల్లలపై జరుగుతున్న అక్రమాలను గమనిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**-సతీ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే**



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఘనంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తిరుమల మహేష్ లు హాజరయ్యారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వనపర్తి పట్టణ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయం చుట్టుపక్కల భక్తులతో కోలాహలంగా మారింది. ప్రజలు, నాయకులు భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు, తిరుమల మహేష్, నాయకులు తదితరులు ఉత్తర ద్వారా దర్శనంచేసుకున్నారు. ఆలయానికి వచ్చే నాయకులకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు

## మున్నూరుకాపులంతా ఐక్యంగా ఉండాలి : వంగవీటి ఆశ కిరణ్



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 30( నినాదం):** ము న్నూరు కాపులంత ఐకమత్యంతో కలిసిమె లిసి ముందుకు సాగా లని వంగవీటి మోహ న్ రంగా కుమార్తె వంగవీటి ఆశ కిరణ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాలెంల గ్రామంలో ప్రవాస భారతీయుడు సంఘానీ రజనీకాంత్ నివాసంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపులు రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మున్నూరు కాపులకు ఎలాంటి అవసరం వచ్చిన మీ ఇంటి ఆడబిడ్డగా నేనున్నానని భరోసా ఇచ్చారు. అనంతరం కరీంనగర్ వేములవాడలో జరగబోయే జర్నలిస్టు ఫోరం క్రికెట్ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అధ్యక్షుడు సంగాని రజనీకాంత్, పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండేషన్ కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 31
డిసెంబర్ 2025


## స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### -ఓదెల మల్లన్న డైరెక్టర్ సామల యమున హరికృష్ణ

### -ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్న దంపతులు



**సుల్తానాబాద్, డిసెంబర్ 30 (నినాదం):**
స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ధర్మకర్తల మండలి డైరెక్టర్ సామల యమున హరికృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ముక్కోటి ఏకాదశి ని పురస్కరించుకొని సుల్తానా బాద్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ సామల యమున హరికృష్ణ దం పతులు దర్శించుకున్నారు. వారితో పాటు వికాస తరంగిణి ప్రతినిధి సాదుల సుగుణాకర్, అర్చకు లు సౌమిత్రి శ్రావణ్ కుమార్,వల్లకొండ రమేష్ తది తరులు ఉన్నారు.

## బీసీ సంఘం యుత్ అధ్యక్షుడుగా రాజ్‌కుమార్.!



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 30 (నినాదం) :**
పెద్దపల్లి జిల్లా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం యువత అధ్యక్షుడు గా తమ్మాడ బోయిన రాజ్ కుమార్ ను నియమించినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ రాజకుమార్ చాలా కాలంగా బీసీ సమస్యలపై పోరాడుతున్నరాని అందుకే ఆయనకు పెద్దపల్లి జిల్లా యూత్ భాద్యతలు అప్పగించినట్టు రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించారు. అయితే ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా లో బీసీ కులాల బలం పెరిగిందని మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో అధిక స్థానాలు బీసీలు కైవసం చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు.తనకు బీసీ యూత్ లీడర్ గా బాధ్యతలు ఇచ్చిన నరేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఐత రాజ్ పల్లి గ్రామపంచాయతీని ఆకస్మిత తనిఖీ

### -జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

### -గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డిపి ఓ



**సుల్తానాబాద్, డిసెంబర్ 30 (నినాదం):**
సుల్తానాబాద్ మండలం ఐత రాజు పల్లి గ్రామ పంచాయతీ ని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆదివారం ఆకస్మిత తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ శానిటేషన్, ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని, రికార్డులు పరిశీలిం చారు. అలాగే త్రాగునీరు సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అని చెప్పారు. అ నంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిరంతరం సక్రమంగా జరగాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల పంచాయతీ అధికారి సమ్మి రెడ్డి , గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ తో పాటు కార్య దర్శి కార్యాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ చేయాలి....

### -మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి

### -మండల వ్యవసాయ అధికారి పైడితల్లి



**సుల్తానాబాద్, డిసెంబర్ 30 (నినాదం):**
రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చే యాలి అని మండల వ్యవసాయ అధికారి పైడితల్లి ఫర్టిలైజర్ డీలర్లకు, పాక్స్ సీఈఓ లకు సూ చించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి రైతు వేదికలో మండల వ్యవసాయ అ ధికారి పైడితల్లి ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మం డలంలోని ఫెర్టిలైజర్ డీలర్స్, సొసైటీ సీఈవో లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం ఏవో పైడితల్లి మాట్లాడుతూ,ఎరువుల అమ్మకం దారులు విధిగా ఎరువుల దుకాణం వద్ద స్టాక్ బో ర్డు, ధరలపట్టి కను ప్రదర్శించాలని సూచించారు. ప్రస్తుతం సుల్తానాబాద్ మండల%శీ%లో యూరియా నిల్వలు సరిపడ ఉన్నది కావున రైతులకు ఎటు వంటి ఇబ్బంది కలుగకుండా యూరియా పంపిణీ చెయ్యాలి అని చెప్పారు.అలాగే ఫెర్టిలైజర్ బుకిం గ్ అప్ లో యూరియా బుక్ చేసు కున్న రైతులకు మాత్రమే ఈపిఓఎస్ లో ఎంటర్ చేసి యూరియా పంపిణీ చేయాలని,అమ్మిన తర్వాత స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ చేసి రసీదు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లతో పాటు ఫెర్టిలైజర్ డీల ర్స్, పాక్స్ సీఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల అధ్యక్షుడుగా కొమ్మిడి రాజేందర్ రెడ్డి



**సుల్తానాబాద్, డిసెంబర్ 30(నినాదం):**
భారతీయ జనతా పార్టీ అను బంధ సంస్థ బీజే వైఎం మండల అధ్యక్షుడిగా కొమ్మిడి రాజేందర్ రె డ్డిని నియమించామని బిజెపి మండల అధ్యక్షు డు కందుల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా నూతన బీజేవైఎం అధ్యక్షుడు మాట్లాడుతూ, మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వం తు కృషి చేస్తానని చెప్పారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల బిజెపి శ్రేణు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి విశ్వబ్రాహ్మణుల సంఘం క్షీరాభిషేకం



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 30(నినాదం):**
అసెంబ్లీ సమావేశంలో విశ్వబ్రాహ్మణుల సమస్యల పై గలమెత్తిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి సంఘ బాద్యులు పాలాభిషేకం చేశారు. మంగళవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో సంఘం బాద్యులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల దయనీయస్థితిని, ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, శంకర్ నాయక్, జక్కుల దామోదర్ రావు, విశ్వబ్రాహ్మణుల సంఘం బాధ్యులు నాగులమల్యాల రాజమౌళి, అనిల్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, బ్రహ్మానందం, సత్యనారాయణ, శ్రీనివాస్, రమణా, లక్ష్మణాచారి, సాయికుమార్, వినయ్ చారి తదితరులు ఉన్నారు.

# రూ.96 కోట్ల 85 లక్షలతో సన్న రకం వడ్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ -30 (నినాదం)**
పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు రూ,96 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్-2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి 272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తీ కావడం జరిగిందని తెలిపారు.మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తీ కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందులో బాగంగా, జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి, రూపాయలు 834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు.ఖరీఫ్-2024-25 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా,ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది. ఈ కొనుగోలు చేసిన ధాన్యమును, కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా,జిల్లాలో కనీస మద్దతు ధర రూపాయలు 822 కోట్ల నిధులను,సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా 96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా, ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్ - 2024-25 సీజన్ కి సంబంధించి 100% పూర్తి చేయడం జరిగింది, రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్-2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## హామీలను అమలు క్రమంగా అమలు చేస్తున్నాం



**యైటింక్లయిన్ కాలనీ: డిసెంబర్ 30,(నినాదం):**
ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తూ.. మాట తప్పని మడమ తిప్పని సంఘంగా కార్మికుల విశ్వాసాన్ని నిలుపుకున్నామని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సీ) సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. మంగళవారం అర్జీ-2 ఏరియాలో యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయిస్తామని, సొంతింటి కలను సాకారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలు క్రమంగా అమలు చేస్తున్న క్రమంలో ఐఎన్టియుసీకి కార్మికుల్లో వస్తున్న ఆధారణ చూసి ఓర్వలేక ఏఐటీయూసి నాయకులు అనవసరపు విమర్శలు చేస్తున్నారని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం, హక్కుల సాధన గాలికి వదిలేసిన మీరు మాపై ఆరోపణలు విమర్శలు చేయడమా అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఐఎన్టియుసీ విమర్శించడమే పనిగా పెట్టుకొని ఏఐటీయూసి నాయకులకు పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని కార్మిక వర్గ శ్రేయస్సుకై గుర్తింపు హోదాలో కృషి చేయాలని హితావు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో అర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## భీంగల్‌లో అక్రమ ఇసుక రవాణాకు బ్రేక్



**ఆర్మూర్, డిసెంబర్ 30(నినాదం):**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలోని బెజ్జోరా కప్పల వాగు నుంచి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న లారీలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు.గత కొంతకాలంగా బెజ్జోరా కప్పల వాగు నుండి రాత్రి పగలు తేడా లేకుండా భారీ స్థాయిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో, సమాచారం అందుకున్న బీఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయికి చేరుకుని, ఇసుకతో వెళ్తున్న లారీలను అడ్డుకున్నారు.వాగు నుంచి విచ్చలవిడిగా ఇసుకను తరలించడం వల్ల భూగర్భ జలాలు అట్టడుగుకు పడిపోతున్నాయని, దీనివల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ రవాణా బహిరంగంగా జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.వెంటనే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు."ప్రభుత్వ సంపదను కొందరు అక్రమార్కులు దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, స్థాయి నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కి అక్రమ ఇసుక రవాణాపై వినతి



**ఆర్మూర్, డిసెంబర్ 30(నినాదం):**
నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీమ్గల్ మున్సిపాలిటీకి విచ్చేసినటువంటి జిల్లాకలెక్టర్ కు, టిఆర్ఎస్ కార్యకర్తలు, భీమ్గల్ మండలంలో జరుగుతున్నటువంటి అక్రమ ఇసుక రవాణా గురించి, రవాణా చేస్తున్న పెద్ద కంటైనర్ల వలన భీంగల్ రోడ్లు అధ్వానంగా తయారవుతున్నాయని, రబీ సీజన్లో, రాబోయే వేసవి కాలంలో కప్పల వాగు నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఇసుకను అక్రమంగా తీస్తూ, తార వానాలలో ఇతర ప్రాంతాలకు భారీగా రాత్రివేళ ఇసుక తరలించడం వల్ల, కప్పల వాగు పై ఆధారపడి చుట్టుపక్కల రైతులు పంటలు సాగు చేస్తున్నారని, రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడతారని, గత నిన్న,మొన్న రోజుల కింద పట్టుకున్నటువంటి 6 కంటైనర్లు ఎవరివి, ఎవరు ఈ ఇసుక మాఫియా నడుపుతున్నది అనే విషయం అధికారులు తేల్చడం లేదని, అక్రమ ఇక్కడ రవాణా ఆధారులకు కొమ్ముకాస్తున్నారని దీనికి స్థానిక అధికారుల బాధ్యులని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇంత పెద్ద మొత్తంలో ఇసుక తరలిస్తున్నవారిపై ఎలాంటి కేసులు వేసినారు, ఎన్ని వాహనాలు సీజ్ చేశారు. వదిలివేసిన వాహనాల మాటేమిటి,వాటి వివరాలు అన్ని మీడియా ద్వారా ప్రజలకు తెలపాలని కోరారు. స్థానిక అధికారులు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అక్రమ ఇసుక రవాణాకు కొమ్ముకాస్తున్న అధికారులపై, చర్యలు చేపట్టాలని, అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని, భూగర్భ జలాలు ఎండిపోకుండా చూడాలని జిల్లా కలెక్టర్కు బిఆర్ఎస్ నాయకులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ పట్టణ బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ,పర్స నవీన్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గున్నల బాల భాగత్, మాజీ కౌన్సిలర్లు బోదిరే నరసయ్య, మల్లెల ప్రసాద్, సతీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మూత అశోక్, పాకాల సునీల్ గట్టు, రథన్, బచ్చుల్వార్ శ్రీనివాస్, లాల రామకృష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీరామ్ సాగర్, వరద కాలువ మరమ్మతుల కోసం 32 కోట్లు మంజూరు

| Name of the work | Esstd Amount In Lakhs |
|---|---|
| Emergent repairs to Damaged lining at isolated patches, cutting and removal of bushes, filling, levelling of inspection path of Kakatiya main canal from km 0.00 to 25.00. | 230.00 |
| SRSP-IFFC-Emergency breach repair work at Downstreem of Aqueduct over Pedda Vagu from km 16.240 km 16.340 near Gandlapet (V), Morthad (M), Nizamabad (Dist). | 852.00 |
| Jungle clearance Inspection path for toe drain and slit | |

**ఆర్మూర్, డిసెంబర్ 30( నినాదం):**
గత ప్రభుత్వంలొ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు మరమ్మత్తులకు నోచుకోక పోవడం, అప్పటి ప్రభుత్వం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పై శ్రద్ధ చూపకపోవడంతో, కనీసం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ మనమత్తులకు నిధులు మంజూరు చేయక పోవడంతో, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు దాని మనుగడనే ప్రశ్నార్ధకంగా మారిందని,బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు, కాకతీయ కాలువ, వరద కాలువ మరమ్మత్తుల కొరకు 32 కోట్ల 55 లక్షల 60 రూపాయలను తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ద్వారా మరమ్మత్తులకై నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.కాకతీయ కెనాల్ 0 కిలోమీటర్ల నుండి 25 కిలోమీటర్ల వరకు వివిధ మరమ్మత్తులకు కొరకు 2 కోట్ల 30 లక్షలు, వరద కాలువ కెనాల్ గాండ్లపేట్ వద్ద పడిన గండి పూడ్చడానికి 8 కోట్ల 52 లక్షలు, శ్రీరాంసాగర్ ఎర్త్ డ్యాం వద్ద వివిధ పనుల కొరకు 89 లక్షల 60 వేలు,డ్యాం వద్ద మేజర్ పనుల కొరకు 18 కోట్ల 27 లక్షల 50 వేలు,ప్రాజెక్టు గేట్ల వద్ద ఎలక్ట్రికల్ కేబుల్స్, వివిధ పనులకు 2 కోట్ల 56 లక్షల 50 వేలు, మంజూరు కావడం జరిగిందని తెలిపారు.పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, సహకరించిన సుదర్శన్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాకతీయ కాలువ, వరద కాలువ గండి, ఇతరత్రా మనమత్తుల పనులకై నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాల్యం ఇటుక బట్టిల్లో బందీ కావొద్దు



**ధర్మారం డిసెంబర్ 30 (నినాదం):**
ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యదశ అతి ముఖ్యమైనదని, ఈ దశలో పిల్లలను ఇటుకబట్టిల్లో ఉంచి వారిని విద్యనుండి దూరం చేయవద్దని, బాల్యన్ని ఇటుకబట్టిల్లో బందీగా మార్చవద్దని ధర్మారం మండల విద్యాధికారి ప్రభాకర్ అన్నారు. ఈరోజు ఓ.ఎస్. స్సీ (బడిబయట పిల్లల) సర్వే లో భాగంగా మండలంలోని బొమ్మారెడ్డిపల్లి సమీపంలో పలు ఇటుకబట్టీలను ఆయన సందర్శించి పదిహేను మంది పిల్లలను స్థానిక ధర్మారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.సమగ్ర శిక్షా కార్యక్రమం ద్వారా అందరికీ విద్య మనందరి భాద్యత అనీ, అందరినీ చదివించేలా, జీవితంలో అందరూ ఉన్నంతంగా ఎదిగేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఈ సందర్బంగా మండల విద్యాధికారి పేర్కొన్నారు.ధర్మారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## మహిళా సమైక్య ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



**సుల్తానాబాద్, డిసెంబర్ 30(నినాదం):**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం దూళికట్ట గ్రా మంలో మంగళవారం మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో దూళికట్ట నూతన పాలకమండలి సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా మహిళా సభ్యులు కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారం కొ మురయ్య, వార్డు సభ్యులు ఏ పి ఏం గీత, సిసి పద్మ, వి ఏ ఓసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సదర్ మార్ట్ బ్యారేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 30.(నినాదం):**
మంగళవారం సాయంత్రం మామడ మండలం పొన్కల్ గ్రామంలో నిర్మిస్తున్న సదర్మాట్ బ్యారేజీ నిర్మాణ పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యారేజీ నిర్మాణ పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తి అయిపోయిందని తెలిపారు. మిగిలి ఉన్న చిన్న చిన్న పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ బ్యారేజీ వినియోగంలోకి వస్తే దాదాపు 18 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. రైతులకు ఎంతో ఉపయోగకరం అని వివరించారు. ఆయకట్టు రైతులకు అధికారులు బ్యారేజీ నిర్మాణం, ఆయకట్టు వివరాలు మ్యాపుల ద్వారా వివరించారు. పలువురు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ బ్యారేజీ పరిశీలనలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల పై పోలీసుల విజ్ఞప్తి

### -ఏసిపి జైపూర్ వెంకటేశ్వర్లు..



**చెన్నూర్ డిసెంబర్ 30(నినాదం):**
జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలను ఉద్దేశించి జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె. శ్రీధర్ జైపూర్ మండలంలో నూతన సంవత్సర వేడుకల ను స్థానిక ప్రజలకు తగు సూచనలు చేశారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ వాహనాలు నడిపి పట్టుబడితే మైనర్లపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు, పెద్ద శబ్దాలు చేసే సైలెన్సర్లతో వాహనాలు నడిపితే ఆ వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. గుంపులు గుంపులుగా రోడ్లపైకి వచ్చి కేకలు వేస్తూ తిరిగవద్దని వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయవద్దని తెలిపారు. ప్రజలు ఇబ్బందులకు గురయ్యేల అధిక మోతాదులో గల సౌండ్ సిస్టమ్స్ (డి జె) పెట్టవద్దని, ప్రజలను భయాందోళనకు గురి చేసేలా క్రాకర్స్ కాల్చవద్దని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, ముఖ్యంగా రోడ్లపై కేక్ కటింగ్ లాంటివి చేయవద్దని ఇంట్లో ఉండి కుటుంబ సభ్యులతో వేడుకలు నిర్వహించుకోవడం మంచిదని తెలిపారు. సాయంత్రం నుండి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కూడళ్లలో వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలు ఏదైనా అభద్రతకు గురైన, ఏవైనా అవాంఛనీయ సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు లేదా 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు....

## పైసా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు కలెక్టర్ ప్రత్యేక చొరవ

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ (నినాదం):**
మంగళవారం బైంసా మున్సిపల్ కార్మికులు కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో అభిలాష అభినవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ కార్మికులతో మాట్లాడుతూ, వారి సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# సైన్స్‌తోనే సమాజాభివృద్ధి

## నాగర్ కర్నూల్ జిల్లా డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 30 (నినాదం) :** ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాలు గ్రామీణ స్థాయి విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించినప్పుడే మరింతగా అభివృద్ధి సాధ్యపడుతుందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ మంగళవారం ముగిశాయి. ఇన్‌స్పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్‌కు సంబంధించి 93 ప్రాజెక్టులు ప్రదర్శించగా 7 ప్రాజెక్టులు, జేఎన్ఎన్ఎస్ఎమ్ఈఈకి 17 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటికే అన్ని రంగాల్లో శాస్త్ర సాంకేతికతకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు బాగా కష్టపడి తమ కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. చదువుపై కసి పెంచుకున్నప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమకు ఇష్టమైన విషయంలో శ్రద్ధచూపాలని, అన్ని సబ్జెక్టుల్లో రాణించాలన్నారు. అందుకు ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని సూచించారు. జిల్లాలో సైన్స్ అభివృద్ధికి కృషి జరుగుతున్నదన్నారు. సైన్స్ ఫెయిర్ ఘనంగా జరిగేలా కృషి చేసిన ఉపాధ్యాయ సంఘాలకు కమిటీ సభ్యులకు డిఈవో అభినందనలు తెలిపారు. జడ్జిమెంట్ కమిటీకి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గీతాంజలి వ్యవహరించారు అనంతరం రాష్ట్ర స్థాయి కి ఎంపిక గైడ్ టీచర్లకు, విద్యార్థులకు మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, వెంకటేశ్వర్లు, నూరుద్దీన్ ,షర్ఫుద్దీన్, కిరణ్ కుమార్, నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు





## రంగాపురం సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు చొరవ

- పాడుబడ్డ బోర్‌బావికి పునర్జీవం
- గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు పరిష్కారం



**నల్లబెల్లి, డిసెంబర్ 30(నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లోరంగాపురం గ్రామంలో గత ఆరు నెలలుగా పాడైపోయి నిరుపయోగంగా ఉన్న బోర్‌బావిని గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు చొరవతో మరమ్మతులు చేయించి తిరిగివినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో గ్రామ ప్రజలకు త్రాగునీటిఇబ్బందులు తొలగిపోయాయి.
గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న విషయాన్ని గుర్తించిన సర్పంచ్, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని బోర్‌బావి మరమ్మతుల పనులను ప్రారంభింపజేశారు. తక్కువ కాలంలోనే పనులు పూర్తవడంతో గ్రామానికి నీటి సరఫరా పునరుద్ధరించబడింది. ప్రత్యేకించి వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఈ బోర్‌బావి మరమ్మతులు గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా మారాయని గ్రామస్తులు తెలిపారు. ప్రజా సమస్యలపై సర్పంచ్ చూపుతున్న చొరవకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు మెంబర్ జోగు ప్రభాకర్, ఐదో వార్డు మెంబర్ పాలపిందల శిరీష చిరంజీవి, గ్రామ పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి పనులు కొనసాగిస్తామని సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఈ సందర్భంగా తెలిపారు.

## యూరియాకు ఎలాంటి కొరత లేదు

- 14,388 మెట్రిక్ టన్నుల నిల్వలు సిద్ధం
- ఉదయం 6 గంటల నుంచే యూరియా పంపిణీ
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** ఖమ్మం జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని, ప్రస్తుతం 14,388 మెట్రిక్ టన్నుల యూరి యా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. రైతులు అనవసరంగా ఆందోళన చెందాల్సి న అవసరం లేదని ఆయన మంగ ళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాకు 10,088 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ చేరగా, అదనంగా 4,300 మెట్రిక్ టన్నుల యూరియా రిజర్వ్ స్టాక్‌గా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. యూరియా సరఫరా సజావుగా కొనసాగుతోందని, ఎ లాంటి ఇబ్బందులు లేవని పేర్కొ న్నారు.ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు రైతులకు 18,982 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. యూరియా బుకింగ్ యాప్ అమలులోకి వచ్చే వరకు ఆఫ్‌లైన్ విధానంలో రైతు పట్టాదారు పాస్‌పుస్తకం పరిశీలించి యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 82 ప్యాక్స్ కేంద్రాలు, 84 ప్రైవేట్ డీలర్ల ద్వారా యూరియా సరఫరా జరుగుతోం దని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉద యం 6 గంటల నుంచే అన్ని కొను గోలు కేంద్రాల్లో యూరియా పంపిణీ ప్రారంభమవుతుందని కలెక్టర్ వె ల్లడించారు.రైతులు అవసరమైన మేరకు మాత్రమే యూరియా కొను గోలు చేసి తీసుకెళ్లాలని, నిల్వలు సరిపడా ఉన్నందున భయాందో ళనలు అవసరం లేదని జిల్లా కలె క్టర్ అనుదీప్ దురిశెట్టి కోరారు.

## ఘనంగా ఎర్గట్ల మండల నూతన సర్పంచ్‌ల సన్మానం



**ఆర్మూర్, డిసెంబర్ 30( నినాదం):** నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం ఎర్గట్ల మండల కేంద్రంలో మంగళవారం రోజున నూతనంగా ఎన్నికైన 8 గ్రామాల సర్పంచ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఎనిమిది గ్రామాల సర్పంచ్‌లను మండల అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తారని అధికారులు పేర్కొన్నారు.
**అధికారులతో పరిచయ కార్యక్రమం** : మండల స్థాయి అధికారులను సర్పంచ్‌లకు పరిచయం చేసే కార్యక్రమం ఈ సందర్భంగా జరిగింది. ప్రభుత్వ పథకాలు, గ్రామాల అభివృద్ధి పనుల అమలులో అధికారుల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం. వెంకటేశ్వర్లు,తహసీల్దార్ మల్లయ్య, ఎం.పీ. ఓ. శివచరణ్, విద్యాశాఖ అధికారి ఆనందరావు, ఏవో.వైష్ణవ్, ఏపీఎం.కె. గంగాధర్, ఇంచార్జ్ ఏపీవో. విద్యానంద్, వీరితో పాటు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ఎన్నికైన అన్ని గ్రామాల గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఏరుగట్ల మండల ఎంపీడీవో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులకు, అన్ని శాఖల అధికారులకు విన్నవించారు.


## వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఘన్ పురం వెంకటేశ్వర్లు



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం) :** తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఘన్ పురం వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు స్టేట్ ప్రెసిడెంట్ రాబర్ట్ బ్రూస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియమాక పత్రాన్ని స్టేట్ ఆఫీస్ హైదరాబాద్ కోఠి నందు అందజేసినట్లు వెల్లడించారు.వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలని తప్పకుండా నెరవేరుస్తూ, నిజామాబాద్ జిల్లాలో తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం యూనియన్ ను బలోపేతం చేస్తానని తెలియజేశారు. అదే విధంగా నిరంతరం ఉద్యోగుల సమస్యలపై స్పందిస్తూ, ఉద్యోగుల సంక్షేమంకై పాటుపడతానని, ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

## మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు వార్డుల మ్యాపింగ్ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 30 (నినాదం):** త్వరలో జరుగబోయే పురపాలికల ఎన్నికల నిర్వహణకు వార్డుల మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో పురపాలికల ఎన్నికలపై మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పురపాలికల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీస్ విడుదల చేసిందని, దానికి అనుగుణంగా జనవరి 1న మున్సిపల్ వార్డు వారిగా ముసాయిదా ఎలక్టరల్ రోల్ జాబితా విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు.అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ఉన్న ఎలక్టరల్ రోల్ ను పార్ట్ వారిగా ఒక్కో మున్సిపల్ వార్డులో ఎన్ని పార్టులు వస్తున్నాయి, అందుకొని ఇంటి నెంబర్లు, ఓటర్లను గుర్తించి మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు.జనవరి ఒకటవ తేదీన ప్రకటించిన ముసాయిదా ఓటరు జాబితా, వార్డులో అసెంబ్లీ ఉప విభాగాల వివరాల ఆధారంగా ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను జనవరి 5 నుంచి స్వీకరించి పరిష్కరించిన, తప్పులు లేని తుది ఓటరు జాబితాను జనవరి 10వ తేదీన ప్రకటించాలని సూచించారు. జనవరి 10న ప్రకటించే తుది ఓటరు జాబితా ఆధారంగా మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. జనవరి 5న ప్రముఖ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ కమిషనర్లు సమావేశాలు నిర్వహించి వారికి వార్డుల వివరాలు తెలిపి అభ్యంతరాలను తీసుకోవాలని, జనవరి 6న కలెక్టర్ స్థాయిలో కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.వార్డుల మ్యాపింగ్ తప్పులు లేకుండా పకడ్బందీగా సిద్ధం చేస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవచ్చని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్లు, సి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాలకు ఘనంగా నివాళులు

- జీవితాన్ని హేతువాద ఉద్యమానికి అంకితం చేసిన అంబాల
- గ్రామ అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 30:(నినాదం):** హేతువాద సంఘం రాష్ట్రనాయకు లు అంబాల నరసయ్యకు మంగళ వారం ఘనంగా నివాళులర్పించా రు. గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతూ సోమవారం ఆయన మృతి చెందిన సంగతి విధితమే. ఆయన స్వగ్రామమైన కూసుమంచి మండలం జీళ్ళ చెరువు గ్రామంలో మంగళవారం ఆయనకు అంత్యక్రియలు నిర్వ హించారు. రాజకీయాలకు అతీ తంగా గ్రామస్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. బంధువులు మిత్రువర్గాలు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన గ్రా మానికి చేసిన అభివృద్ధి మరువలే నిదని గ్రామస్తులు చెప్పుకున్నారు. గ్రామంలో ఉన్నత పాఠశాలను తీసుకురావటంలోనూ, దేవాలయం నిర్మాణంలోనూ, మూగజీవాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గ్రామానికి పశువుల ఆసుపత్రి తీసుకురావటంలో తదితర గ్రామ అభివృద్ధి పనులలో ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు గ్రామ అభివృద్ధిలో ఆయన కనిపిస్తున్నా డని గ్రామస్తులు చెప్పారు అంతే కాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మంచి నడవడికతో జీవితం కొనసాగించాలని హితవు చెప్పేవారని గ్రామస్తులు పేర్కొ న్నారు. నోరారా పలకరించి అందరి శ్రేయోభిలాషులు అడిగే వారిని చెడు మార్గాలు పట్టవద్దని ముఖ్యం గా యువతకు బోధించే వారని వారు అన్నారు. హేతువాద ఉద్య మాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో బలోపేతం చేసే కృషిలో ఆయన తన వంతుగా పాల్గొన్నారని హేతువాద ఉద్యమ కారులు పేర్కొన్నారు. తన జీవి తాన్ని హేతువాద ఉద్యమానికి అంకితం చేశారని ఆయన లేని లోటు ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. కాంగ్రెస్ వాదిగా రాజ కీయాలకతీతంగా అందరినీ కలు పుకొని గ్రామ అభివృద్ధిలో ముందు కు పోయాడన్నారు. ఆయనకు అంతిమ వీడ్కోలు పలుకుతూ పలువురు కన్నీటి పర్యంతమయ్యా రు. జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె బోయిన నరసింహారావు, ఐఎంఏ రాష్ట్ర నాయకులు గోపా జిల్లా అ ధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివా సరావు, హేతువాద సంఘం నాయ కులు కన్నెగంటి అంజయ్య భోగ గిరి, కట్టెకోల చిన నరసయ్య, గౌడ సంఘం నాయకులు అమరగాని వెంకన్న, చిత్తలూరి నరసయ్య, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు చామకూరి రాజు, ఇంటూరి శేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి శేషగిరిరావు, కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ శ్రీనివాసరావు, బెల్లం కొండ శరత్, వెంకన్న, కొరివి వెంకటరత్నం, పొట్లపల్లి విప్లవ కుమార్ తదితరులు పాల్గొని అంబాల నరసయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు.

## తిరుమల శ్రీవారి దర్శనంలో ఎమ్మెల్యే జారె దంపతులు



**దమ్మపేట, డిసెంబర్ 30(నినాదం):** వైకుంఠ ఏకాదశి పవిత్ర దినం పురస్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ సతి సమేతంగా మంగళవారం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనం చేసుకున్నారు. హిందువులకు అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి రోజున శ్రీవారి దర్శనం కలగడం అదృష్టంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని సేవించారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి, రైతులు, యువత, మహిళలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించారు. అలాగే అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే శక్తిని ప్రసాదించాలని శ్రీవారిని కోరుకున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని భక్తి పరవశులయ్యారు. అనంతరం ఆలయ అధికారులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దంపతులు తిరుమలలో దర్శనం చేసుకున్న విషయం తెలుసుకున్న నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల ఆశీస్సులతో మరింత ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో ఉన్నామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

## నట్టల నివారణ మందు పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి



**ఆర్మూర్, డిసెంబర్ 30 (నినాదం):** మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామంలో మంగళవారం రోజున మోర్తాడ్ మండల పశు వైద్యాధికారులు గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ, గొర్రెల కు వ్యాధుల నివారణకై చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం అనిల్ రెడ్డి, ఉప సర్పంచ్ తీగల భూమారెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని గొర్రెల పెంపకం దారుల గొర్రెలకు మోర్తాడ్ పశువైద్యాధికారులు నటన నివారణ మందును గొర్రెలకు వేశారు. అంతేకాకుండా అనారోగ్యానికి గురైన గొర్రెలకు చికిత్సలు సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్లు మాట్లాడుతూ, గొర్రెల పెంపకం దారులు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారులు నవీన్, నడిపి లింగన్న, కుమ్మరి రాజన్న ఎర్ర లింగన్న, మైపాల్,డబ్బా మల్లేష్, గంగుల లింగన్న, బస మహేందర్, గంగుల రాజన్న, మోర్తాడ్ మండల పశువైద్యాధికారి గౌతమ్ రాజ్, పశు వైద్య సిబ్బంది, పశు వైద్య సహాయకులు ప్రభాకర్, ప్రభాస్,తదితరులు, పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలి

- ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, డిసెంబర్ 30(నినాదం):** నూతన ఆంగ్ల సంవత్సరం 2026 రేపటి నుండి రానున్న నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముందస్తుగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉల్లాసంగా జరుపుకోవాలని కోరారు. ఈ క్రమంలో నేడు రాత్రి సమయంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ 31 వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం రహదారులపై అల్లర్లు, అనవసరమైన గొడవలు, శబ్ద కాలుష్యం కలిగించే కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వ లక్ష్యమని పోలీసు శాఖకు సహకరించి శాంతియుత వాతావరణంలో కొత్త సంవత్సరాన్ని స్వాగతించాలని కోరారు.


## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- పోలీస్ కమిషనర్...



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 30(నినాదం)**
నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని, నిబంధనలను ఉల్లంఘి స్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుతూ... డిసెంబర్ 31 రాత్రి జాతీయ రహదారి, ప్రధాన రహదా రులపై వేడుకలు నిషేధించబడ్డా యని పోలీస్ కమిషనర్ పేర్కొన్నా రు. ముఖ్యంగా మద్యం తాగి వాహ నాలను నడపవద్దని, మితిమీరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై తల్లిదండ్రులను క్షోభకు గురిచేయవద్దన్నారు. మ ద్యం దుకాణదారులు నిర్ణీత సమ యం వరకే విక్రయాలుచేయాలన్నా రు. అర్ధరాత్రి గుంపులు గుంపులు గా తిరుగుతూ ప్రజలను భయభ్రాం తులకుగురిచేయవద్దన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరి ధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఉన్నతలక్ష్యా లను నిర్దేశించుకునేలా స్నేహపూ ర్వక వాతావరణంలో శుభాకాం క్షలు తెలుపుకోవాలని విద్యార్థులు, యువతకు సూచించారు.మహిళ ల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ షీ టీమ్స్ ప్రత్యేకంగా పర్య వేక్షణ చేపడతాయని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ట్రాఫిక్, టాస్క్ ఫోర్స్, షీ టీమ్స్, పెట్రోలింగ్ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తా యని తెలిపారు. డీజేలకు అనుమ తి లేదని, బాణసంచా కాల్చడంపై నిషేధం ఉంటుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్ర త్యేక తనిఖీలు చేపడతామని,డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలపై ఉక్కుపా దం మోపుతామని హెచ్చరించారు. బార్లు, వైన్ షాపులు నిర్దేశిత సమ యానికి మూసివేయాలని, మైనర్ల కు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రెస్టారెంట్లు, షాపుల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. అసభ్యకర డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించారు. డ్రంకెన్ అండ్ డ్రైవింగ్ పరీక్షలు కట్టుదిట్టంగా అమలు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే యజ మానులపై కఠిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. అర్ధరాత్రి యు వకులు నిర్లక్ష్యంగా అధిక వేగంతో వాహనాలు నడపకుండా, బైక్ రేసు లు జరగకుండా పటిష్టమైన పోలీ సు బందోబస్తు కొనసాగుతుంద న్నారు.

## రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలి



**చింతపల్లి, డిసెంబర్ 30 ( నినాదం):** ఎరువుల దుకాణాల్లో రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని నూతనంగా ఎన్నికైన స్థానిక సర్పంచ్ కాసారపు శ్వేతా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ప్రభుత్వ ధరలకు అనుగుణంగా ఎరువుల అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, స్థానిక మాజీ సర్పంచ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచర్ల యాదగిరి, ఉప సర్పంచులు ఎండి. సిద్ధిక్ బాబా, ఆదిరాల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు గుణమోని కొండల్ యాదవ్, మన గ్రోమోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.